నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
గురువారం | డిసెంబర్ 19. 2024 | www.navatelangana.com

రాధాకృష్ణ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - రాజాపూర్



రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన మీసేవ రాధాకృష్ణ కుమారుడు సుభాష్ ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసు కున్న బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి వారి స్వగృహాని చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చారు.

స్వయం ఉపాధితో యువత ఆర్థికపరంగా ఎదగాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య

నవతెలంగాణ- నవాబ్‌పేట



స్వయం ఉపాధితో యువత ఆర్థిక పరంగా ఎదగాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాంచంద్రయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని గురుకుంట రోడ్డు మార్గంలో మాస్టర్ కేక్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కామరాం నవాజ్ రెడ్డి , పోమాల్ రమేష్ గౌడ్, గురుకుంట రవీందర్ రెడ్డి. కామరాం సత్యం, కామరాం సర్పంచ్ గోపాల్,సున్నాల నర్సిములు, వెంకటేష్ గౌతమ్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు



నవతెలంగాణ- మిడ్జిల్

సర్వ శిక్ష అభియాన్ ఉపాధ్యాయులు చేస్తున్న ధర్నా న్యాయమైనదని కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు ధర్నాకు మద్దతు తెలిపి మాట్లాడారు. కస్తూర్బా పాఠశాలలో ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు ఉపాధ్యాయులు పనిచేస్తున్న పాలకులు ప్రభుత్వాలు వారి సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఉద్యోగస్తులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ నాయకులు,కస్తూర్బాపాఠశాల ప్రత్యేక అధికారులు, కవిత,వివిధకస్తూర్బాపాఠశాల ఉపాధ్యాయులు ఎంఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల నేతలపై అక్రమ కేసు కొట్టివేత



నవతెలంగాణ-మహబూబ్ నగర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ 2020 సంవత్సరంలో దేశవ్యాప్త కార్మిక సంఘాల సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న ఏఐటీయూ,సీఐటీయూ,టియూసీఐ, ఐఎన్‌టీయూసీ ఇతర ప్రజా సంఘాల నాయకుల పై పెట్టిన కేసులు న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది.జిల్లా కేంద్రంలోని మున్సిపల్ టౌన్ హాల్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు భారీ కార్మిక ర్యాలీ ఆందోళన నేపథ్యంలో ప్రభుత్వాలు కక్షపూరితకంగా కార్మిక సంఘాల నేతలపై అక్రమ కేసులు బనాయించారు. ఈ కేసును సిపిఐ నేత ప్రముఖ న్యాయవాది బి. పరమేశ్ గౌడ్ నేతృత్వంలో దాదాపు నాలుగు సంవత్సరాలుగా కొనసాగింది.బి.పరమేశ్వర్ గౌడ్ కార్మిక హక్కుల కోసం, తాడిత పీడిత ప్రజల బాగుకై నిరంతరం పోరాటలు సాగించే కార్మిక సంఘాల నేతల పక్షాన బలంగా వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో ఇట్టి కేసును మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మూడవ అదనపు ప్రథమ శ్రేణి కోర్టు గౌరవ న్యాయమూర్తి కేసు పూర్వపరాలను పరిశీలించి కొట్టివేస్తున్నట్లు ప్రకటించారు. దీనితో కార్మిక సంఘాల నాయకులు స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆర్,ఆర్. మన్యం,కార్మిక సంఘాల నాయకులు కురుమూర్తి, సురేష్, వెంకటేష్, రాములు యాదవ్, సత్యనారాయణ రెడ్డి ,రామ్మోహన్, చంద్రకాంత్, ఖమర్ ఆలీ, రాజేశ్వర్ ,విజయవర్ధన్, రాజు, కే రామదాస్ ,తిరుమలయ్య, ఎర్ర నర్సింహులు, అలీం, సునిత పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత



నవతెలంగాణ మహమ్మదాబాద్

మండలంలోని చౌదర్పల్లి పెద్దతాండలో నిర్మిస్తున్నశ్రీ పంచముఖి హనుమాన్ దేవాలయ నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మండల కాంగ్రెస్ యువ నాయకుడు సుంకిరెడ్డి సతీష్ రెడ్డి 1,50వేల భారీ విరాళం ఇచ్చి తన సేవా దృక్పథాని మరోసారి చాటుకున్నారు.బుధవారం దేవాలయ ఫౌండర్ దేవుజ నాయక్ కు చెక్కును అందించారు.సుంకి రెడ్డి సతీష్ రెడ్డి ఏప్పటికైనా ఈ ప్రాంతంలో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు నిరంతరం..చేస్తూ ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయనకు భక్తిపై ఎంతో నమ్మకం ఉండడం వల్ల ఈ దేవాలయ నిర్మాణానికి భారీ విరాళం అందజేశారు. ఇచ్చినందుకు వారికి ఈ ప్రాంత భక్తులు ప్రజలు ఎల్లవేళల రుణపడి ఉంటారని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పూజారి రాములు చైర్మన్ రాములు ఠాగూర్ డీకే నాయక్ గోపాల్ నగేష్ భూప్యా బ్రియ పాండు తిరుపతి తదితరులు ఉన్నారు.

అయ్యప్ప ఇరుముడిలో ..అభిమాన్యు రెడ్డి హజరు

నవతెలంగాణ రాజాపూర్

రాజాపూర్ మండల కేంద్రంలో ఆంజనేయస్వామి దేవాలయం నందు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డిని శాలువలతో అయ్యప్ప స్వాములు సత్కరించి, స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములందరు "శబరిమలై" యాత్ర దిగ్విజయంగా జరగాలని తెలిపారు.



ఇందిరమ్మ ఇల్లు కోసం

ఎదురుచూపు

- ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులకే సర్వే
- ఇందిరమ్మ ఇల్లుపై ఆశా..
- సమస్యలను పరిష్కరిస్తాం : అధికారులు

నవతెలంగాణ బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలున్నాయి. 20 సరిహద్దు గ్రామాలున్నాయి ఇందిరమ్మ ఇండ్ల కోసం నిరుపేదలు 9916 దరఖాస్తులు చేసుకున్నారని అధికారులు తెలిపారు.అంతేకాక గ్రామ కార్యదర్శులు అంగన్వాడీ టీచర్లు ఇల్లు తిరిగే సర్వే నిర్వహిస్తున్నారు. రేకుల ఇల్లు, మిద్దె ఇల్లు, ఖాళీ స్థలం గ్రామ కార్యదర్శులు సర్వే నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు వస్తుందని దళితులు,గిరిజనులు ఎదురుచూస్తున్నారు. అంతేకాక కాంగ్రెస్ ప్రభుత్వంలో హమీలను ఇచ్చింది. అందులో భాగంగా ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్ల, సబ్సిడీ గ్యాస్ కోసం అనేకమంది దరఖాస్తులు చేసుకున్నారు.కానీ ప్రభుత్వం ఇల్లులు తిరిగి సర్వే నిర్వహిస్తున్నారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఇల్లు ఉన్నవారు కూడా దరఖాస్తులు చేసుకోవడం ఘుమార్తం ఇంటి ముందల నిలబడి



ఆధార్ కార్డుతో ఫోటో దింపి అప్లోడ్ చేస్తున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకం ఏడాదైనప్పటికీ సర్వేల మీద సర్వేలు జరుగుతున్నాయి. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులన్నీ అప్లోడ్ చేసి కలెక్టరుకు నేరుగా పంపారు. ప్రస్తుతం నేరుగా ఇల్లులు తిరిగి గ్రామ కార్యదర్శులు సర్వే నిర్వహిస్తున్నారు.

సబ్సిడీ గ్యాస్ సమస్యలను పరిష్కరిస్తాం

ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులకే సర్వే.ప్రజలు ప్రజా పాలనలో మండల వ్యాప్తంగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇంటింటికీ తిరిగి సర్వే కూడా చేస్తున్నారు.వచ్చిన దరఖాస్తులను పరిశీలించి,ఇల్లు, పెన్షన్ల, సబ్సిడీ గ్యాస్ సమస్యలను పరిష్కరిస్తాం

అనిల్ కుమార్ రెడ్డి. ఎంపీడీవో

కార్మికులపై కక్ష సాధింపులు ప్రభుత్వం మానుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన చలో హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో అనేక నిర్బంధాలను ప్రయోగించి వెళ్లకుండా అడ్డుకున్నదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి అన్నారు. బుధవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో భూత్పూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ, ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులు ఇందిరాపార్కు చేరుకుంటుంటే కార్మికులను ఇండ్ల వద్దకు వెళ్లి అక్రమ అరెస్టులకు పాల్పడడం, హైదరాబాద్‌కు వస్తున్నా వాహనాలను మార్గమధ్యలో అడ్డుకొని కార్మికులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం నిర్బంధన పాలకులను నిదర్శన మన్నారు. నిర్బంధాలను చేదించుకొని హైదరాబాదు చేరుకున్న కార్మికులను కూడా ఇందిరా పార్క్ వద్ద అరెస్టు చేశారని తెలిపారు.ముందస్తు పర్మిషన్ ఇచ్చి పర్మిషన్ రద్దు చేయడం పట్ల జేసి నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని తెలిపారు. 2వ పీఆర్సీ, 60జీవో ప్రకారం 30శాతం వేత నాలు పెంచాలని,51వ జీవోను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. కారోబార్, బిల్‌కలెక్టర్లు, గుమస్తాలకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికీ పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. భూత్పూర్ మండల ఎంపీడీవో ప్రభాకర్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ మండల అధ్యక్షులు మైబు, వెంకటేషు,సంకల మద్ది నరసింహ, నాగరాజు, బండిచంద్రమ్మ అంజమ్మ, కృష్ణయ్య, చిన్న నాగన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు కృషి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబంధిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసి వంద శాతం లక్ష్యం సాధించేందుకు బ్యాంకర్ లు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులతో రైతులకు పంట రుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల కు బ్యాంక్ లింకేజి రుణం, మహిళా శక్తి యూనిట్ లకు రుణం, ఇతర అంశాల పై డీసీసీ, డి.ఎల్.ఆర్.సి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2024-25 సంవత్సరానికి రెండవ త్రైమాసం సెప్టెంబర్ చివరి నాటికి 45.78శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు.ప్రధాన మంత్రి ఉపాధి హామీ కార్యక్రమం కింద వచ్చిన దరఖాస్తులు ఎక్కువగా తిరస్కరణకు గురి అవుతున్నాయని,వీటిని కేసు వారీగా పరిష్కరించి రుణం మంజూరుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.మహిళా శక్తి కార్యక్రమం కింద బ్యాంక్ రుణం,బ్యాంక్ లీకేజి ద్వారా విరివిగా రుణ సహాయం అందించాలని కోరారు. ఎస్సీ.కార్పొరేషన్,ఎస్టీ కార్పొరేషన్ పెండింగ్ యూనిట్ లకు రుణ సహాయం అందించాలని అన్నారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా మేకలు, గొర్రెలు, కోళ్ల,పందుల పెంపకం యూనిట్ లకు దరఖాస్తు చేసుకున్న వారికి సబ్సిడీ రుణం మంజూరు చేయాలని అన్నారు..నాబార్డ్ డి.డి.ఎం. షణ్ముఖ చారి మాట్లాడుతూ వ్యవసాయ మౌలిక వసతుల రుణం కింద 63 కోట్లకు గాను56 కోట్ల రుణం అందించినట్లు తెలిపారు.ఇంటర్ నెట్ సౌకర్యం లేని ప్రాంతాల్లో బ్యాంకులకు ప్రతిపాదనలు పంపిస్తే వి.శాట్ పరికరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.అదే విధంగా డైరీ సహకార సంఘాలు డీసీసీబీ ద్వారా దరఖాస్తు చేసుకుంటే మైక్రోఏ.టి.ఎం.లుఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యస్సీజిల్లా మేనేజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

135 మంది మత్స్యకారులకు స్కిల్ టెస్ట్‌లు



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మహబూబ్ నగర్, దేవరకద్ర నియోజకవర్గంలోని 5 గ్రామాలలో ఉన్న 135 మంది మత్స్యకారులకు బుధవారం కోయిల్ సాగర్ ప్రాజెక్టు లో వృత్తి నైపుణ్యం పై స్కిల్ టెస్టులు నిర్వహించినట్లు మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు తెలిపారు. మత్స్యశాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ రాధా రోహిణి రంగారెడ్డి జిల్లా ఏడి పూర్ణిమ పరిశీలికులుగా జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ మెంబర్ నాగరాజు సమక్షంలో ఈ స్కిల్స్ సంబంధించిన అంశాలపై మత్స్యకారులకు అవగాహన కల్పించేందుకు ఇవి ఉపయోగ పడుతున్నట్లు వారు వెల్లడించారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని బుద్ధారం, తెలుగు గూడెం, దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల, కొప్పెట ,సుంకరామయ్యపల్లి గ్రామాలకు చెందిన 135 మంది మత్స్యకారులకు ఈ టెస్టులు చేసినట్లు వారు తెలిపారు. వీరందరికీ సంగం సభ్యత్వం ఇప్పించి భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి రుణాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో మొదటి కార్యక్రమమని వారు తెలిపారు. ఇకనుండి జిల్లాలోని మత్స్యకారులందరికి చేపల వేట, పట్టడం మొదల అంశాలపై శిక్షణలు ఉంటాయని తెలిపారు. ఇలాంటి వృత్తి నైపుణ్య కార్యక్రమాలలో జిల్లాలోని మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని వారు సూచించారు.

యూటీఎఫ్ జిల్లా కమిటీలోకి 'దేవరకద్ర ఉపాధ్యాయులు'

నవ తెలంగాణ మహబూబ్ నగర్



టీఎస్ యూటీఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ సభ్యులుగా దేవరకద్ర మండల ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. జడ్చర్ల లో జరిగిన జిల్లా 6 వ మహా సభలలో నూతనకమిటీలోకి దేవర కద్ర మండలం నుండి జిల్లా కార్యదర్శులుగా డి.అజయ్, ఎం. వేణు గోపాల్,అర్చన.జిల్లా పత్రికా కన్వీనర్ గా శంకర్ జిల్లా కమిటీ సభ్యులుగా కృష్ణయ్య, బాలమణి తీసుకున్నారు.

21న విద్య అవగాహన సదస్సు

- హాజరుకావాలని అధికారులకు వినతి

నవతెలంగాణ- మిడ్జిల్

చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21న మిడ్జిల్ జిల్లా ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి 9వ తరగతి విద్యార్థులకు విద్యాపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుకు మండల అధికారులు హాజరుకావాలని చేయూత సభ్యులు ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ రాజు, ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు, ఎంపీడీవో గీతాంజలి, మండల విద్యాధికారి చేయూత అధ్యక్షులు వెంకటేష్, సభ్యులు రాజేష్ కుమార్, రాఘవేందర్ రెడ్డి, బాబా, కాంగ్రెస్ మండల నాయకులు బొర్రా రవికుమార్ తో కలసి విద్యా అవగాహన సదస్సుకు హాజరుకావాలని కోరారు.గత ఐదు సంవత్సరాల నుండి పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేయూత సేవా సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రభుత్వ పాఠశాల హెచ్ఎంలు, సరస్వతి, వెంకటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్లో సమస్యలను పరిష్కరించాలని తీర్మానం

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం



నవతెలంగాణ నవాబ్ పేట

మండల కేంద్రంలోని బాలాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ మొదటి పాలకవర్గ సమావేశం చైర్మన్ హరలింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు సమావేశానికి అందరూ పాలకవర్గం సభ్యులు హాజరయ్యి మార్కెట్లో ఉన్న వివిధ సమస్యల పైన చర్చ జరిపి వాటిని పరిష్కరించే విధంగా చర్చించి తీర్మానించామన్నారు.మార్కెట్లో ఉన్నటువంటి రైతులకు టాయిలెట్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతో మరుగుదొడ్ల నిర్మాణానికి, ప్రహరీ గోడ నిర్మాణ మరమ్మతులకు, మార్కెట్ అంతట ఎల్ ఈ డి లైట్స్ అమర్చే విషయం,రైతులకు డ్రింకింగ్ వాటర్ విషయం అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చైర్మన్ హర లింగం వైస్ చైర్మన్ తులసి రాంనాయక్ కమిటీ సభ్యులందరూ తీర్మానించామని తెలిపారు. సంబంధించిన పనులను నిధులు మంజూరుకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని చైర్మన్ వైస్ చైర్మన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు కార్యదర్శి రమేష్ కుమార్, డైరెక్టర్ లు ప్రభాకర్, రఘు గుప్తా, నర్సింహులు శంకర్ నాయక్ ,శివ కుమార్, భాగ్యమ్మ, నరేష్ ,జమీరుద్దీన్, వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను ఆన్‌లైన్‌లోనే ఎంపిక

ఎంపీడీవో జయరాం నాయక్



నవతెలంగాణ- నవాబ్ పేట

ఇందిరమ్మ ఇండ్లను పేద బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు మొదటి విడతగా లబ్దిదారులను గుర్తించి అర్హులైన వారికి ఎంపిక చేసి పంపిస్తామని మండల పరిధిలోని చెన్నారెడ్డిపల్లి, మల్లారెడ్డిపల్లి,కారూర్,ఇప్పటూర్‌లోకి రేవు గ్రామాలలో లబ్దిదారుల స్థలాలను బుధవారం ఎంపీడీవో జయరాం నాయక్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం చేపట్టిన సర్వే ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అర్హులైన వారికి ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల అంచనాలతో నిర్మాణం చేసుకోవాలి తెలిపారు.కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి పంచాయతీ కార్యదర్శులు కల్పన రాము,సిబ్బంది ఉన్నారు.

టీజీసీటీఏ కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



తెలంగాణ గవర్నమెంట్ కళాశాల అధ్యాపకుల అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికల అధికారి డాక్టర్ కృష్ణమూర్తి తెలిపారు. అధ్యక్షుడి డాక్టర్ చింతల కిషోర్ కుమార్, జనరల్ సెక్రెటరీగా ఎల్ ప్రవీణ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా డాక్టర్ సాంబశివరావు, ఫైనాన్స్ సెక్రటరీగా డాక్టర్ బి సుభాషిణి మహిళ సెక్రటరీగా బి నాగలక్ష్మి సలహాదారుడుగా డాక్టర్ శివప్రసాద్ ఎన్నికైనట్లు తెలిపారు.

ఈ సందర్భంగా డాక్టర్ చింతల కిషోర్ కుమార్ మాట్లాడుతూ రాబోయే కాలంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పీఆర్సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కమిటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రతి ప్రాథమిక సభ్యుల ందరికీ కూడా పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
గురువారం | డిసెంబర్ 19, 2024 | www.navatelangana.com

పెబ్బేరు పట్టణ సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్‌కు పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం వినతి



నవతెలంగాణ -పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులు బుధవారం కలెక్టర్ ఆదర్శ్ సురభికి మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో వినతి పత్రం అందించినట్లు చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి తెలిపారు. ప్రధానంగా పెబ్బేరు-వనపర్తి విస్తరణలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు పెబ్బేరు పట్టణ పరిధిలో పిజెపి కెనాల్ వెంట ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్నఖాళీ స్థలాల్లో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ చిన్నారులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ -వీపనగండ్ల



మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మండల కేంద్రంలోని 4 అంగన్వాడి కేంద్రాల చిన్నారులకు మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరువు తక్కువున్న చిన్నారులకు పోషకాహారం అందించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అంగన్వాడి కార్యకర్తలకు సూ చించారు. చిన్నారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ మండల సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, అంగన్వాడి కార్యకర్తలు, సుగుణ బాయ్, కమల, సువర్ణ ,ఎల్లమ్మ ,మహేశ్వరి, ఆయాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇండ్లు ఇవ్వకుంటే పోరాటమే

సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు ఎండీ.జబ్బార్



అధికారులకు వినతిపత్రమిస్తున్న సీపీఎం నాయకులు

నవతెలంగాణ-వీపనగండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం సర్వేల పేరుతో అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వకుంటే ఆందోళన పోరాటలు ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకుడు ఎండీ. జబ్బార్ అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడవరోజు చేరుకుంది. బుధవారం ఆయన దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలను ప్రారంభించి మాట్లాడుతూ గోవర్ధనగిరిలో సీపీఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఇండ్లు లేని పేదలను 80 మందిని గుర్తించినట్లు తెలిపారు. వారందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సర్వేల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. అర్హులైన వారికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుంటే ప్రజలను సమీకరించి మండల కేంద్రానికి పాదయాత్ర నిర్వహించి తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా అందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలని, ధరణి పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలని, భూమిలేని పేదలకు, రూ.12,000 మహిళలకు 2, 500, రైతు భరోసా, నిరుద్యోగ భృతి, చదువుకున్న విద్యార్థినిలకు స్కూటీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో రైతులు నిరసన చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నిరంకుషంగా పోలీస్ బలగాలతో అణిచి వేస్తుందన్నారు. ఆవాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ద ఖాజా మాట్లాడుతూ గ్రామ మహిళలు పేదలు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు చేయాలని డిమాండ్ చేస్తూ నిరవధిక దీక్షకు పూర్తి మద్దతిస్తుందని భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలకు కూడా పాల్గొనడం జరుగుతుందని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్ కార్యాలయ అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఆర్ఐ కురుమూర్తి దీక్ష శిబిరం వద్దకు వచ్చి దీక్ష చేస్తున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింప జేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ కాంతమ్మ, గ్రామ కార్యదర్శి రవి ప్రసాద్, గ్రామ నాయకులు ఎం.వెంకటస్వామి, ఖాజా హుస్సేన్, మౌలాలి, శ్రీనివాసులు, వెంకటేష్, అహ్మద్, పెద్ద రాజా, హుస్సేన్, బిచ్చన్న కృష్ణయ్య, ఆంజనేయులు, వెంకటయ్య, రేవతమ్మ, వెంకటమ్మ, పద్మమ్మ కృష్ణమ్మ మణెమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని పేదలకు రూ.12,500 ఇవ్వాలి

- వ్య.కా.స. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు



నవతెలంగాణ -వీపనగండ్ల

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు భూమిలేని పేదలకు రూ.12,500 చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. ఉమ్మడి మండలంలోని గోవర్ధనగిరి, దగడపల్లి, మియాపూర్ వెలగొండ అమ్మాయిపల్లి పలు గ్రామాల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమిలేని నిరుపేదలను, వ్యవసాయ కూలీలను, చేతివృత్తుల వారి కుటుంబాల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ గ్రామాల్లో తరరాల నుండి నిరుపేదలు సెంటి భూమి లేకుండా కూలి పని, చేతివృత్తుల పనితో కుటుంబాన్ని పోషిస్తూ జీవనం సాగిస్తు న్నారన్నారు. పాలకులు మారుతున్న వారి బతుకులు మారడం లేదన్నారు. గోవర్ధనగిరిలో 36 మంది, వెలగొండలో 28 మంది, దగడపల్లిలో 32, మియాపూర్ లో 27 మంది వ్యవసాయ సెంటు భూమిలేని నిరుపేదలు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇండ్లు లేక పూరి గుడిసెల్లో నివసిస్తున్నారని వారికి నేటికీ ఇండ్లు మంజూరు చేయలేదన్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లో హామీ అమలు చేస్తామని చెప్పడం జరిగిందని, గ్రామాలలో దళారులకు జోక్యం చేయకుండా, నిజమైన నిరుపేద కుటుంబాలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులకు కాకుండా అనర్హులకు చేస్తే అధికారులను ప్రజా ప్రతినిధులను నిలదీయడం జరుగుతుందని, పేదలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబాయి మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకట స్వామి, అమ్మాయి పల్లి గ్రామ నాయకులు ఆంజనేయులు, మియాపూర్ నాయకులు శివుడు, దగడపల్లి నాయకులు ఆటో బిచ్చన్న నీరేటి శివుడు తదితరులు పాల్గొన్నారు

పేద దళితుల భూములు ఆక్రమించేందుకు యత్నం

- కలెక్టర్ ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబం

నవతెలంగాణ-పాన్‌గల్

అధికార పార్టీకి చెందిన పెత్తందారులు మాభూములు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలంటూ బుధవారం మండల కేంద్రానికి చెందిన దళిత శాంతయ్య కుటుంబ సభ్యులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాధితుడి వివరాల మేరకు 1972లో అదే గ్రామానికి చెందిన పెత్తందారు తమ్మల్ల బాలమ్మ కుటుంబ సభ్యులు దాన పూర్వకంగా నిరుపేద దళిత గాలెన్నకు సర్వే నెంబర్ 777 లో 9కుంటలు భూమి ఇచ్చారన్నారు. అప్పట్టి నుంచి తమ కుటుంబ సభ్యులు సాగు చేసుకుంటున్నామన్నారు. బతుకు దెరువు కోసం ఐదు సం వత్సరాల కిందట కుటుంబ సభ్యులతో కలిసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లామన్నారు. ఇదే అదునుగా పెత్తందారి కుటుంబానికి చెందిన అధికార పార్టీ నాయకులు బ్రహ్మయ్య, శివయ్య మాపేరుపై ఉన్న 9 గుంటల పట్టా భూమిని వేరే వారికి అమ్మడానికి తాసీల్దార్ కార్యలయంలో యత్నిస్తున్నాం న్నారు. దీనిపై ప్రశ్నిస్తే బెదిరింపులు, దౌర్జన్యానికి దిగుతున్నారని మాకు టుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై ఎస్సైకి కాడా ఫిర్యాదు చేసినట్లు శాంతయ్య కుటుంబ సభ్యులు తెలిపారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంతో పాటు గోవర్ధనగిరి గ్రామానికి చెందిన వారికి వైద్య ఖర్చుల కోసం మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు కృష్ణయ్య యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నక్క విష్ణు నాయకులు రవీందర్ రెడ్డి, బత్తుల యాదయ్య యాదవ్, గోపి, రామకృష్ణ, వైయస్ వెంకటయ్య కావలి మహేష్, కుమ్మరి వెంకటస్వామి, గ్రామ నాయకులు చుక్క కరుణాకర్ యాదవ్, సుబ్రమణ్యం, గట్టు నరసింహ మాచర్ల రాఘవేంద్ర గౌడ్ పంపిణీ చేశారు.

అమలు చేయరా..?





- ఎన్నికల ముందు పింఛన్లు పెంచుతామన్న కాంగ్రెస్
- అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఊసెత్తని ప్రభుత్వం
- పింఛన్ల పెంపు ఎప్పుడని ప్రశ్నిస్తున్న వృద్ధులు, వికలాంగులు

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ తాము అధికారంలోకి వస్తే వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.2,016 నుంచి రూ.5వేలు, వికలాంగులకు రూ.3,016 నుంచి రూ. 6వేలకు పెంచుతామాని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది గడిచి.. విజయోత్సవాలు జరుపుకొన్నా.. వాటి ఊసే ఎత్తడం లేదని వృద్ధులు, వికలాంగులు వాపోతు న్నారు. హామీలు అమలు చేయకుండా విజయత్సవ సం బురాలు జరుపుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు.

నవతెలంగాణ-వీపనగండ్ల

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచుతారని ఆశతో కాంగ్రెస్‌కు ఓట్లు వేశామని కానీ అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని లబ్ధిదారులు పేర్కొం టున్నారు. వీపనగండ్ల మండలంలో 14 గ్రామపంచా యతీలో వృద్ధాప్య 1,635, దివ్యాంగులు 465, వితంతువులు 1,396, చేనేత 51, గీత కార్మికులు 16, ఒంటరి మహిళలు 112 మొత్తం 3,675 మంది ఆసరా పింఛన్లు అందుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, అన్ని వర్గాలకు ఇస్తున్న పింఛన్ రూ.2,016 నుంచి రూ.5వేలకు, దివ్యాంగులకు రూ.3,016 నుంచి రూ.6వేలకు వరకు పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయి విజయోత్సవాలు జరుపుకొంటున్నా పింఛన్ల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత ఫిబ్రవరిలో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో పింఛన్ పెంపు పై ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదు. దీంతో ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ల పెంపు ఇప్పట్లో ఉంటుందా లేదా అని వృద్ధులు, వికలాంగులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్ల పథకంపై అర్హుల సర్వే నిర్వహిస్తున్నారు. కానీ ఆసరా పింఛన్ల పెంపుపై ఎలాంటి ప్రకటనలు చేయడం లేదని ప్రజా సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా అప్పట్లో వృద్ధులకు వికలాంగులు, వితంతువులకు పింఛన్లు రెట్టింపు చేసి ఇచ్చారని లబ్ధిదారులు అంటున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి కావాలనే కాలయాపన చేస్తోందని అసరా లబ్ధిదారులు వాపోతున్నారు.

లబ్ధిదారుల ఆందోళనలు



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వికలాంగులు (ఫైల్)

పింఛన్ పెంపు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వీపనగండ్ల మండలంలోని తూముకుంట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఆందోళనలు చేపట్టి పంచాయతీ కార్యదర్శి, మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదంటున్నారు. అలాగే వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి ఎమ్మెల్యే మెఘా రెడ్డికి, కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఇటీవల వినతి పత్రాలు అందజేశారు. వారం రోజుల కిందట ఎన్‌పిఆర్‌డి సంఘం ఆధ్వర్యంలో వికలాంగులు పెంచిన పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరా బాదులో ధర్నా చేపట్టారు. అదేవిధంగా ప్రజాసంఘాలు, పలు రాజకీయ ప్రతిపక్ష పార్టీ నాయకులు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక ముందు ఇచ్చిన పింఛన్ పెంపు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచితే కొంత ఆసరా ఉంటుందని లబ్ధిదారులు, ప్రజా సంఘాల నాయ కులు పేర్కొంటున్నారు.

ఏడాదిగా ఎదురుచూస్తున్నా



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్పుడు పింఛన్ పెంచుతా మని హామీ ఇచ్చింది. ఎప్పుడు పెంచు తుందానని ఏడాదిగా ఆశగా ఎదురు చూస్తున్నాను.

- తంగేడి బిచ్చన్న, కల్వరాల గ్రామం

ధరలు పెరుగుతున్నాయి



నూనె, పప్పు, చక్కెర, బెల్లం ఇతర నిత్యవసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కానీ పింఛన్ మాత్రం పెంచడం లేదు.

- రత్లవత్ శంకరమ్మ, నాగర్లబండ తండా

ఇచ్చిన హామీ అమలు చేయాలి



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు వికలాంగులకు, వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి ఏడాది అయినా పెంచ లేదు. ఇచ్చినా హామీని వెంటనే అమలు చేయాలి.

- మీసాల మోహన్
వికలాంగుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్

జీవో 60 ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ-వనపర్తి

జీవో నెంబర్ 60 ప్రకారము వేతనాలు ఇవ్వాలని ,ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ,మెప్మా ఆర్పీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ రిసోర్స్ పర్సన్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్పి లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టరేట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 6000 మంది ఆర్పీలుగా పనిచేస్తున్నారన్నారు, వీరు మహిళా సంఘాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఆర్పీ లకు వెంటనే వ్యక్తిగత ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రాజు మాట్లాడుతూ తెలంగాణకు హరితహారం ,పట్టణ ప్రగతి ,తడి, పొడి చెత్త వేరు చేయడం తడి చెత్త తో పాటు కంపోస్టు తయారు చేయించడం, స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ఫోన్లో ఓటింగ్ ఫీడ్బ్యాక్ పనులు చేయడం, మున్సి పాలిటీలోని ఓడిఎఫ్‌గా మార్చడానికి ఇంటింటికి తిరిగి మరుగుదొడ్ల నిర్మించుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్.ఎస్.రమేష్ మాట్లా డుతూ ఆర్పీలు డబల్ బెడ్ రూమ్ సర్వే, అనాథ పిల్లల సర్వే, బతుకమ్మ చీరల పంపిణీ, ప్రభుత్వ పథ కాలను ప్రజలకు చేర్చుతూ కీలక పాత్ర వహిస్తున్నారన్నారు. ఇన్ని పనులు చేస్తే ఆర్పీలకు ఇచ్చే వేతనం 6000 ఎలా సరిపోతాయని అన్నారు. కావున ఆర్పిలకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, లేనిచో దశలవారీగా ఆందోళనలు ఉధృతం చేస్తా మని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వనపర్తి,పెబ్బేర్, కొత్తకోట, అమరచింత, ఆత్మకూర్ లో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలు , సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అండగా ఉంటా

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నిరంజన్‌రెడ్డిని కలిసిన ఆటో యూనియన్ నాయకులు

నవతెలంగాణ -వనపర్తి

భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం(బిఆర్ఎస్‌కెవి)ఆటో యూనియన్ కార్మికులు ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని వేడుకున్నారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి ఆటో యూనియన్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని ప్రతి కార్మికునికి సంవత్సరానికి రూ. 12వేలు అందిస్తానని, పిల్లల చదువుల కోసం ప్రత్యేక స్కీమ్‌ల ద్వారా ఉన్నత విద్య కల్పిస్తామని, ఇండ్లులేని కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేశారన్నారు. ప్రభుత్వం మహిళలకు ఫ్రీ బస్సులు పెట్టి తమ బతుకులు బజారు పాలుజేసారని వాపోయారు. అనంతరం వారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని కలిసి ఆర్‌టీఓ, పోలీస్, ఆర్‌టీసీ అధికారుల నుండి వేధింపులు అధికమయ్యాయని అధికారులతో మాట్లాడాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి మీకు ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవాధ్యక్షుడు ప్రేమ్‌నాథ్ రెడ్డి, కౌన్సిలర్స్ బండారు కృష్ణ నాగన్న యాదవ్ కంచె.రవి,గంధం.పరంజ్యోతి, ఇమ్రాన్,సూర్యవంశపు.గిరి, చిట్యాల.రాము సునీల్ వాల్మీకి, ముద్దుసార్, ఆలీమ్,రామస్వామి,తోట.శ్రీనుతో పాటు ఆటో యూనియన్ అధ్యక్షులు తాత రాములు,ప్రధాన కార్యదర్శి జంగిడీ.వెంకటయ్య ,యాదయ్య,అనిల్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాన్సర్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



నవతెలంగాణ-వనపర్తి

యం.ఎస్. జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలకు హైదారాబాద్ లోని ప్రముఖ యం.ఎస్.జె క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని బుధవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి.మహేష్, సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు సురభి సత్తయ్య, సురభి నర్సమ్మ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో యం.ఎన్.జే క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం కోట్ల రూపాయల విలువ చేసే మామోగ్రమి యంత్రాలను ఈరోజు జిల్లాకు తీసుకు రావడం జరిగిందన్నారు. మున్సిపల్ పారిశుధ్య మహిళా సిబ్బంది, ఇతర గ్రామాల్లోని క్యాన్సర్ అనుమానిత మహిళలను 102 వాహనం ద్వారా ఇక్కడికి తెచ్చి పరీక్షలు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బి.పీ. షుగర్, టీబి వంటి పరీక్షలు సైతం ఉచితంగా నిర్వహిస్తారని వాటిని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ పి. మహేష్, సన చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సురభి సత్తయ్య , సన చారి టబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక సభ్యురాలు, ఆదాయపు పన్ను శాఖ ప్రధాన కమిషనర్ సురభి నర్సమ్మ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీనివాసులు, కలక్టర్ సతీమణి డా. నిపున్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి.కృష్ణ, యం.ఎన్.జే హాస్పిటల్ సూపరింటెం డెంట్ డా. ప్రసాద్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.సాయినాథ్‌రెడ్డి, డా. రామచంద్రరావు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువును అభివృద్ధి చేయాలి

వనపర్తి పట్టణంలోని నల్ల చెరువును పట్టణ ప్రజలకు నడక, వ్యాయామం చేసుకునేందుకు వీలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం ఉదయం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, మున్సిపల్ అధికారులతో కలిసి నల్ల చెరువును సందర్శించారు. పట్టణ ప్రజలకు, ఉదయం, సాయంత్రం కాలి నడక, వ్యాయామం చేసుకునేవిధంగా కట్టను అభివృద్ధి చేయాలని అందుకు అవసరమైన డి.పి.ఆర్.ను సిద్ధం చేసి ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి పై నుండి భారీ వాహనాలు నడవకుండా గేట్ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, మున్సిపల్ చైర్మన్ మహేష్, మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, వైస్ చైర్మన్ కృష్ణ, మున్సిపల్ డిఈ యునస్, ఏఈ తదితరులు ఉన్నారు.

నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్

నవతెలంగాణ-పెబ్బేరు

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిరుపేదలకే ఇండ్లు అందేవిధంగా చర్యలు తీసుకుంటామాని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం పెబ్బేరు పట్టణంలోని పదో వార్డులో ఆయన అధికారులతో కలిసి ఇందిరమ్మ అర్హుల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, నిజమైన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో ప్రభుత్వ అధికారులకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు నాయకులు గోనెల కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- పెబ్బేరు

శ్రీరంగాపురం మండలంలోని నాగసానిపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన బోరవెల్లి దేవన్న అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం మండల నాయకులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా బాధిత కుటుంబానికి సానుభూతి ప్రకటించి స్థానిక నాయకుల ద్వారా రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. నగదు అందజేసిన వారిలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోరవెల్లి భీమయ్య, మాజీ డైరెక్టర్ మండగిరి రాజశేఖర్ యాదవ్ నాగసానిపల్లి మాజీ ఉపసర్పంచ్ ఒడ్డే మార్ల కురుమన్న, గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు ఆహ్వానం

నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి డిగ్రీ కళాశాల 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు ఈనెల 22వ తేదీన నర్సింగాయపల్లెలోని డిగ్రీ కళాశాల భవనంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్, స్వర్ణోత్సవ కమిటీ కన్వీనర్ జి.శ్రీనివాసులు, అలుమిని కమిటీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఆహ్వాన కమిటీ అధ్యక్షులు సతీష్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకలకు1974 నుండి 2024 వరకు పూర్వపు విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు అందరూ పాల్గొనాలని పేర్కొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

నవ తెలంగాణ- వీపనగండ్ల

గొర్రెల మేకల పెంపకదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో ఇందిరా పార్క్‌వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల అధ్యక్షులు రామకృష్ణ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

లేఅవుట్లలో నిబంధనలు పాటించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ-ఆత్మకూరు

లేఅవుట్ లకు అనుమతులు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల పరిధి భార్గవి నగర్ విశ్వ భారతి స్కూల్ సమీపంలో వేసిన లేవెట్ ను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన లే అవుట్‌లోని హద్దులను, ఇతర నిబంధనలను పాటించారా లేదా అని పరిశీలించారు. అనంతరం ఆత్మకూరు మండల పరిధి లోని మూలమళ్ళ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను పరిశీ లించారు. సర్వేయర్లు వేగంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఆత్మకూరు లోని కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కిచెన్, వంట సా మాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామాగ్రి స్టాక్‌కు సంబం ధించిన రిజిస్టర్‌లను చెక్ చేశారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూ పర్వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలన్నారు. రోడ్లు భవనాల శాఖ డిఈ సీతారామ స్వామి, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, తాసిల్దార్ చాంద్ పాషా, మున్సిపల్ కమిషనర్ శశిధర్ కలెక్టర్ వెంట ఉన్నారు.

చేయూత చిల్డ్రన్స్ హోమ్ సందర్శన

వనపర్తి : అదనపు కలెక్టర్ సంచిత గంగ్వార్ చేయూత చిల్డ్రన్ హోమ్‌నో ను బుధవారం సందర్శించారు. అక్కడ వసతి పొందుతున్న విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, విద్య ,మౌలిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. దానితోపాటు అక్కడ ఉన్నా వంటగదిని, బాత్రూమ్స్‌ను, పిల్లలు నివాసం ఉంటున్న గదిని, బెడ్ షీట్‌ని పరిశీలిం చారు. ఆయన వెంట జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం.రాంబాబు, పివైసి యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై దోపిడీ

నవతెలంగాణ-పెబ్బేరు

నేషనల్ హైవే పై దారి దోపిడీ జరిగిన ఘటన పెబ్బేరు మండలం సమీపంలోని 44వ జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, కుజన్ కొత్తూరు గ్రామానికి చెందిన మూడు కుటుంబాలకు చెందిన 8 మంది తిరుపతి, తదితర తీర్థయాత్రలకు వెళ్లి తిరిగి వస్తూపెబ్బేరు సమీపంలోని 44వ జాతీయ రహదారి మోడల్ స్కూల్ సమీపంలోని ట్రక్ పార్క్ విశ్రాంతి కోసం వద్ద వాహనాలను ఆపారు. అర్ధరాత్రి సమయంలో కొందరు దుండగులు కారుపై కత్తులు రాళ్లతో దాడి చేసి వాహనంలో ఉన్న మహిళల మెడల్లో 14 తులాల బంగారం చోరీ చేశారు. మగవారు ప్రతి దాడి చేయగా వారు వీరిపై రాళ్లు విసిరారు.బాధితులు 100 డయల్ చేయగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా మహిళకు స్వల్పంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటన స్థలాన్ని బుధవారం ఉదయం ఎస్పీ రావుల గిరిధర్ పరిశీలించారు. వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, సీఐ రాంబాబు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. సంఘటన జరిగిన సమయంలో చెరుకు తీసుకెళ్లే ట్రాక్టర్లు ఉండడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

నవతెలంగాణ
3
నాగర్‌కర్నూల్
గురువారం | డిసెంబర్ 19. 2024 | www.navatelangana.com

వరి ధాన్యం కొనుగోలు చేయాలి :తహసీల్దార్

నవతెలంగాణ - తెలకపల్లి



కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని తహసీల్దార్ జాకీర్ ఆలీ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు లో రెండో గ్రామ సంఘం ఆధ్వర్యం లో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పర్వతాపూర్ గ్రామానికి చెందిన సుజాత గిరిధర్ రెడ్డి రైతు దగ్గర 300 బస్తాలు 120 క్వింటాలు, నడిగడ్డ గ్రామం 14 మంది రైతుల నుండి 1151 బస్తాలు 460 క్వింటాల్ 40 కేజీలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం వెంకటేష్ ఫైనాన్స్, ఏపీఎం నిరంజన్, సీసీ నరసింహ, వీఓఏ ఫర్హాద్వేగం రైతులు పాల్గొన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి :సీఐటీయూ

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వెంటనే వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి అశోక్ అన్నారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్లోని ఏవో చంద్రశేఖర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా వేత నాలు లేవని దీనితో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే అరకొర వేతనాలు కూడా సకాలంలో రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారన్నారు. వంట మనుషులుగా పనిచేస్తున్న వారందరికీ కాటన్ దుస్తులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ కల్పించాలని కోరారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మధు, తారా సింగ్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

- ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ



నవతెలంగాణ- బిజినేపల్లి

ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ అన్నారు.ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని పిహెచ్‌సి మందు ఆశ వర్కర్లతో కలిసి రాష్ట్ర బస్సు యాత్ర పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నమ్మ మాట్లాడుతూ రాష్ట్ర బస్సు యాత్ర ఈనెల 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా తిరుగుతూ ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఆశాలను చైతన్యం చేస్తూ ఈ జాత రాష్ట్రంలో నలు మూలల తిరగడం జరుగుతుందన్నారు.. ఈ జాత ఈనెల 24న నాగర్ కర్నూల్ చేరుతుంది. జాతకు స్వాగతం పలుకుతూ ఆశ వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అషాలతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్,హర్యానా, మహారాష్ట్రలలో ఇస్తున్నట్లు ఫిక్స్ వెతనం 18000 ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.డబ్ల్యూహెచ్ఓ సంస్థ ఆశా వర్కర్లకు గ్లోబల్ హెల్త్ లీడర్స్ అవార్డును కూడా అందించిందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిలరామయ్య ఆశావర్కర్స్‌యూనియన్ జిల్లా నాయకురాలు వరలక్ష్మి,జయమ్మ,అధ్యక్షురాలు కళావతి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎందశరథం, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల, చెన్నమ్మ,ఓకుల,వెంకటమ్మ,శివలీల,మమత, బేగం పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం పై అవగాహన



నవతెలంగాణ - తిమ్మాజిపేట

డీఆర్ డిఎ ఆధ్వర్యంలో "ఉన్నతి" ప్రాజెక్టులో భాగంగా ఉపాధి హామీ కూలీలకు బుధవారం మరేపల్లి గ్రామంలో స్వయం ఉపాధి పైన శిక్షణ తరగతులను నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ వారు వర్మీ కంపోస్ట్, సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పించారు. ఉపాధి కూలీలను ఉద్దేశించి వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం అవగాహన కల్పిస్తూ ఉపాధి కూలీల్లో ఎక్కువ శాతం వ్యవసాయదారులు ఉన్నారు. వాన పాములను ఉపయోగించి వివిధ వ్యర్థ పదార్థాలను చెప్పబడిన పద్ధతిలో పేర్చి మధ్య మధ్యలో ఆవు పేడను చల్లి పైన ఒక స్క్వేర్ మీటర్ కి 1000 వాన పాములను వదలాలని పైన గోన సంచులను కప్పి రోజు నీళ్లు చిలకరిస్తూ ఉండాలి ఇలా రెండు నెలల తర్వాత వర్మీ కంపోస్ట్ తయారవుతుందని తయారయ్యే వారం రోజుల ముందు నీళ్లు చిలకరించడం ఆపివేయాలని తద్వారా పైన ఉన్న వానపాములు కిందికి వెళ్తాయని తెలిపారు. అలా పైన ఉన్న వర్మీ కంపోస్ట్ ని జల్లెడతో జల్లించి తయారైన వర్మీ కంపోస్ట్ ని సేకరించాలని ఇలా సేకరించిన వర్మి కంపోస్ట్‌ని వరి లేదా ఇతర పంటలకి టన్ను నుంచి టన్నున్నర వేసుకోవచ్చని తెలిపారు.సమావేశంలో ఎంపీడీవో లక్ష్మీదేవి, ఎస్‌బీఐ అధికారి ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

ఉచిత కంటి శిబిరం విజయవంతం



నవతెలంగాణ బిజినేపల్లి

మండలంలోని వెలుగొండ గ్రామంలో శంకర నేత్రాలయ చెన్నై ,చార్టెడ్ గ్లోబల్ సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పొర చికిత్స చివరి రోజు నాటికి 675 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో 89 మందికి కంటిపొర ఆపరేషన్ కి ఎంపికైనట్లు, 59 మంది వివిధ పరీక్షల నిమిత్తం చెన్నైకి పంపించారు.74 మందికి కంటి ఆపరేషన్ చేశామని డాక్టర్ శంకర్, డాక్టర్ శంక తెలిపారు. ఈ కంటి పొర చికిత్స కార్యక్రమంకు దాతలుగా లిమురళీరెడ్డి ,బిందురెడ్డి ఏర్పాటు చేశారు.కార్యక్రమం ఇంచార్జ్‌లుగా మన్యపు రెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. మన్యంరెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి పొర చికిత్స క్యాంపు ఏర్పాటుచేసిన మురళీధర్ రెడ్డి బిందు రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కంటి ఆపరేషన్ పూర్తి చేసుకున్న బాధితులు జ్యోతి, కృష్ణయ్య గౌడ్, చారి మాట్లాడుతూ శంకర్ నేత్రాలయ చెన్నై, చార్టెడ్ గ్లోబల్ హైదరాబాద్ వారు నిర్వహించిన కంటి పొర చికిత్స కార్యక్రమం చాలామంది డబులు లేని నిరుపేదలకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంను విజయవంతం చేయడానికి ఎల్లవేళల తన సహాయ సహకారాలను అందించిన ప్రోగ్రాం ఆర్గనైజర్ బైరం రాజు, అకౌంటెంట్ వినోద్ రెడ్డికి , గ్రామం ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'లగచర్లపై అనవసర రాద్ధాంతం బీఆర్ఎస్ మానుకోవాలి '

నవతెలంగాణ - తిమ్మాజిపేట



అభివృద్ధి కోసం భూసేకరణ జరిపేందుకు ప్రభుత్వం నిర్ణయిస్తే లగచర్ల ఘటనను బిఆర్ఎస్ పార్టీ రాజకీయం చేసి రాద్ధాంతం చేస్తుందని కాంగ్రెస్ మండల నాయకులు ఆరోపించారు. బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటరాంరెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దానం బాలరాజ్ నాయకులతో కలసి విలేకర్లు సమావేశం నిర్వహించరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పాలమూరు జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా ఫార్మా ఇండస్ట్రీస్ పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుంటే ఎలాగైనా అడ్డుకోవాలనే ఉద్దేశంతో లగచర్ల ఘటనను బిఆర్ఎస్ నాయకులు రాద్ధాంతం చేయడం తగదన్నారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే రైతులను రెచ్చగొట్టి పబ్బం కడుపుకోవాలని చూశారని జిల్లా కలెక్టర్ పై దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా తెలంగాణ అభివృద్ధికి సలహాలు సూచనలు ఇచ్చేందుకు బీఆర్ఎస్ నాయకులు ముందుకు రావాలని లేని పక్షంలో ప్రజలు ఆయన గుణపాఠం చెబుతారన్నారు.ఏడాది కాలంలోని పల్లె అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.కార్యక్రమంలో జిల్లా మార్కెట్ డైరెక్టర్ మదవులు సీనియర్ నాయకులు ఉస్మాన్, నాగసాయిలు, లాక్మి లక్ష్మినారాయణ, ఎల్లారెడ్డి, బాలకృష్ణ, ల్గొన్నారు.

దోమల పెంటలో న్యాయం గెలిచింది

- పంచాయితీ అధికారులకు చెంపపెట్టుగా మారిన హైకోర్టు తీర్పు.
- నేలమట్టం చేసిన సముదాయాలను తిరిగి సొంత ఖర్చులతో నిర్మించి ఇవ్వాలన్న కోర్టు తీర్పు



నవతెలంగాణ అచ్చంపేట

కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ దోమల పెంట ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరించి గత 25 ఏళ్లుగా ఆవాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న వారి నివాస సముదాయాలను జెసీబీ సాయంతో బలవంతంగా కూల్చారు. దీంతో ఆ కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. జరిగిన అన్యాయం గురించి బాధితుడు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయించారు.బాధితుని పక్షాన నిలిచిన హైకోర్టు బాధితులకు న్యాయం చేస్తూ తీర్పు వెల్లడించింది. పంచాయతీరాజ్ శాఖ అధికారులు సొంత నిధులతో కూల్చిన నివాస కేంద్రాలను తిరిగి నిర్మిం చాలని ఆదేశాలిచ్చారు. ఎందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి నాగర్ కర్నూలు జిల్లా దోమల పెంట గ్రామంలో కటకం మహేష్, నాగలక్ష్మి గ్రామపంచాయతీ అనుమతితో నిర్మించుకున్నారు. పంచాయతీ అనుమతి లేదు అని కార్యదర్శి బీముడు ఏకపక్షంగా వ్యవహరించి కోర్టులో స్టే ఉన్నప్పటికీ పట్టించుకోకుండా జెసీబీ సాయంతో నివాసాన్ని కూల్చారు.. పంచాయతీ అధికారి తీరును ఖండిస్తూ రాష్ట్ర హైకోర్టు నో ఆశ్రయించారు.

తమకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. గ్రామపంచాయతీ అధికారుల తీరును జిల్లా పంచాయతీ అధికారి పంచాయతీ కార్యదర్శిలను కోర్టుకు పిలిచి మొట్టికాయలు వేసింది. బాధితులు ప్రభుత్వ నిబంధన ప్రకారం అన్ని హక్కులు కలిగి ఉన్నప్పటికీ కోర్టులో స్టే ఉన్న వాటిని పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నేలమట్టం చేసిన భవనాలను సొంత ఖర్చులతో నిర్మించి ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.జిల్లా పంచాయతీ అధికారి అనుమతి లేకుండా స్థానికంగా ఉన్న ఇంచార్జ్ సెక్రెటరీ భీముడు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం పట్ల అవినీతి అక్రమాలకు తీవ్ర స్థాయిలో పాల్పడినట్లు తెలుస్తుంది. పంచాయతీ కార్యదర్శి బీముడు పైన అనేక ఆరోపణలు ఉన్నాయి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ఆశ్రమలు సంపాదించుకుంటున్నానని గ్రామాల్లో చర్చ బహిర్గతంగా జరుగుతుంది. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించడంలో పంచాయతీ కార్యదర్శి బీముడు దిట్ట అని ప్రచారం జరుగుతుంది.



ఏ న్యాయం గెలిచింది: బాధితుడు మహేష్



ఎన్నో ఏండ్లుగా ఆవాసాలను ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తుంటే పంచాయతీ కార్యదర్శి ఏకపక్షంగా వ్యవహరించి తమ జీవితాలతో ఆడుకొని బజారుపాలు చేశారని అధికారుల తీరును తప్పుపడుతూ బాధితులకు న్యాయం చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల మహేష్ స్థానాల పట్ల ప్రజలకు నమ్మకం కల్పిస్తుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు పాలకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తప్పులు చేస్తూ పోతుంటే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోమని ఆయన అన్నారు. హైకోర్టు ఆయనకు న్యాయం చేయడం పట్ల న్యాయవ్యవస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఏకపక్షంగా వివరించి నన్ను బజారు పాలు చేసిన పంచాయతీ సెక్రటరీ భీముడు నాయక్ పై చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

క్రీడలతోనే శారీరక దారుఢ్యం ..!

- కల్వకుర్తి సీఐ నాగార్జున



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

క్రీడలతోనే శారీరక దారుఢ్యం పెరుగుతుందని కల్వకుర్తి సీఐ నాగార్జున అన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో బుధవారం సీఎం కప్ క్రీడలను మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువుతోపాటు క్రీడలలో రాణించే వారు ఏదైనా సాధించడానికి ఆస్కారం ఉంటుందన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో క్రీడలను ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. క్రీడలలో రాణించే విధంగా విద్యార్థులు యువత కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఎస్సై మాధవరెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, అట్లాటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి స్వాములు, జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

నవతెలంగాణ -కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండల పరిధిలోని ,అమరగిరి గ్రామానికి చెందిన భరత్ యాదవ్ ఆ గ్రామ విద్యార్థులకు స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భారత్ యాదవ్ మాట్లాడుతూగ్రామంలో విద్యార్థులందరూ బాగా చదివి ప్రయోజకులై ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగి వారి తల్లిదండ్రులకు, మన అమరగిరి గ్రామానికి గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏది ఏమైనా చదువుకుంటేనే ఈ సమాజంలోని అసమానత రుగ్మతలను రూపుమాపవచ్చు అన్నారు. చదివే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారమన్నారు. అదేవిధంగా గ్రామంలో 14 ఏళ్లలోపు పిల్లలు అందరిని కూడా బడిలో చేర్పించి నిర్బంధ విద్య అందేటట్లు కృషి చేసి ఈ సమాజంలో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులకు రెండు నెలల వేతనాలు చెల్లించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- కొల్లాపూర్

మున్సిపల్ కార్మికులకు రెండు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ కార్మికులతో కలిసి కోరారు బుధవారం కొల్లాపూర్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ శ్రీని వాసన్ చైర్మన్ మేకల రమ్య నాగరాజు, కౌన్సిలర్ రహీంకు వినతి పత్రాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల నుండి మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ పేరుతో కార్మికులు విధులను నిర్వహిస్తున్నారని కానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి ఏటువంటి ఉద్యోగ భద్రత కల్పించడం లేదని విమర్శించారు. ఆధునిక కాలంలో కూడా తమ చేతులతో పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న కార్మిక వర్గాన్ని పాలకులు ఇంకా శ్రమ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. అత్యున్నత



న్యాయస్థానాలు సైతం సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని చెప్పినప్పటికీ పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించడం లేదన్నారు.చెల్లించే వేతనాలను సైతం రెగ్యులర్ గా ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్లో పెడుతున్నారని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ, వంటి సౌకర్యాలు కల్పించకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు రక్షణ పరికరాలు, సబ్బులు నూనెలు వంటివి సక్రమంగా అందజే యకపోయిన కార్మికులు వారి ఆరోగ్యాన్ని, ప్రాణాలను సైతం పణంగా పెట్టి పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారని తెలిపారు. అటువంటి కార్మికుల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి సరికాదని విమర్శించారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలను కార్మిక వర్గం అర్థం చేసుకొని సంఘటితంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కృష్ణ ప్రసాద్,భగవాన్, రాము, రఘు, నాగలక్ష్మి, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఉత్తమ సైన్స్ అవార్డుకు రాజశేఖర్ రావు ఎంపిక

నవతెలంగాణ -తెలకపల్లి



మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు తలుపునూరు రాజశేఖర్ రావు జాతీయ ఉత్తమ సైన్స్ అవార్డుకు ఎంపిక అయ్యారు. బుధవారం జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తో పాటు జిల్లా విద్యా అభిమానులు మండల విద్యాధికారి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.5వ భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ 2025 బి ఎస్ టి ఎఫ్ ఈవెంట్ మధ్య ప్రదేశ్ రాష్ట్రం లో భోపాల్ రాజదాని కి దగ్గర లో ఉన్న బుర్హాన్ పూర్ లోజ నవరి నెల 9 - 11 వరకూ నిర్వహించ నున్నారు. ఈబిఎస్‌టిఎఫ్ 2025 నిర్వహణ లో భాగంగా జాతీయ ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయ అవార్డు ను మన తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం చిన్న ముద్దు నూర్ పాఠశాల జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు టీ. రాజ శేఖర్ రావు కు ప్రకటించడం ఎంతో హర్షించదగిన విషయమన్నారు.

ఈ కార్య క్రమానికి దేశంలో వున్న ప్రముఖ శాస్త్రవేత్త లు పాల్గొంటున్నారు.

ఇది విద్యార్థులకు ఉపాధ్యాయులకు శాస్త్రీయ దృక్పథం పై అవగాహన కల్పించడం కోసం దేశంలో దాదాపు 20 రాష్ట్రాలలో చురుకుగా పనిచేస్తూ దేశ వ్యాప్తంగా అనేక సైన్స్ కార్య క్రమాలు నిర్వహించడం లో భాగం గా భారతీ య సైన్స్ టెక్నో ఫెస్టివల్ ను నిర్వహిస్తారని తెలిపారు..నేషనల్ టీచర్ సైంటిస్ట్ కౌన్సిల్, రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ ,సర్దార్ పటేల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, ఇండియన్ ప్లానెటరీ సొసైటీ (ముంబయి) , బాబా నేషనల్ రీసెర్చ్ ఆకాడమి నేషనల్ చిల్డ్రన్ మాథ్స్ అకాడమీ (ఇండియా), డాక్టర్ అబ్దుల్ కలామ్ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ యంగ్ సైంటిస్ట్ ఇండియా మొదలగు సంస్థలు కలిసి దేశ వ్యాప్తంగా విద్యార్థుల మధ్య సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు. దేశంలో ఒకే ఒక జాతీయ ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయ అవార్డు మన జీవశాస్త్ర ఉపాధ్యా యుడు రాజశేఖర్ అందుకోనున్నారు. ఈ కార్యక్రమానికి రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సివి జోషి , ఇస్రో శాస్త్రవేత్త దిలీప్ భట్ , ఆల్ ఇండియా మాథ్స్ గురు గా పిలువ బడే బి ఎస్ రావు చేతుల మీదుగా రాజశేఖర్ రావు ఈ అవార్డు ను అందుకోబుతున్నారు.ఈ సందర్భంగా జిల్లా విద్యశాఖాధికారి రమేష్ కుమార్ అభినందించి ప్రశంసించారు.

అర్హత ఉన్న రైతులందరికీ రుణమాఫీ

- పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ- కల్వకుర్తి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ పథకంలో భాగంగా మిగిలిపోయిన రైతులందరికీ రుణమాఫీ ఇవ్వాలని కల్వకుర్తి పీఏసీఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలో జరిగిన మహబూబ్ నగర్ లో జరిగిన సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డికి రైతు రుణమాఫీకి సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకారసంఘాల లో ఋణ మాఫీ కానీ రైతు ల జాబితా ఇచ్చామని అన్నారు. కల్వకుర్తి డీసీసీబీ బ్రాంచ్ లో రుణమాఫీ కాకుండా మిగిలిన రైతులు చాలా మంది కార్యాలయం చుట్టూ తిరిగుతూ ఇబ్బంది పడుచున్నారని పేర్కొన్నారు. డిసిసిబి చైర్మన్ వెంటనే స్పందించి రుణమాఫీ కానీ రైతుల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారికి వెంటనే రుణమాఫీ వర్తింపజేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కల్వకుర్తి. రంగాపూర్. చారకొండ. మిడ్జిల్. చైర్మన్ లు జనార్దన్ రెడ్డి. సురేందర్ రెడ్డి. గురువయ్య గౌడ్. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు..

నేటి నుంచి రెవెన్యూ కార్యాలయంలోని కార్యకలాపాలు.

- నూతన తహసీల్దార్ భవనంలో ప్రత్యేక పూజలు.
- స్థానిక తహసీల్దార్ జే. కే మోహన్

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వెనక భాగంలలో నూతనంగా కట్టించిన తహసీల్దార్ భవనంలోనే మండల ప్రజలకు సంబంధించిన కార్యకలాపాలు కొనసాగుతాయ ని స్థానిక తహసిల్దార్ జే.కే మోహన్ తెలిపారు. బుధవారం నూత న తహసిల్దార్ భవనంలో పూజారి శ్రీనివాసులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుమ్మడికాయ కొట్టి తాసిల్దార్ భవనంలోకి తహసీల్దార్ జే కే మోహలతోపాటు కార్యాలయ సిబ్బంది వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి తహసీల్దార్ నూతన భవనంలో కార్యకలాపాలు జరుగుతాయన్నారు. మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్, ఆర్ఐ వెంకటేష్,కంప్యూటర్ సిబ్బంది ప్రసన్న,తహసీల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసులకు స్థల సేకరణ కోసం సర్వే.

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల కేంద్రంలోని బాచారం అటవీ ప్రాంతంలో గల సర్వేనెంబర్ 465 466 467 468 469 45 671 472 473 లో గల భూములను బుధవారం హైదరాబాదు ఐఎఫ్ఎస్సి, పీసీసీఎఫ్ (ఎఫ్ సి ఏ) సువర్ణ పరిశీ లించారు.ఆ స్థలాలలో అచ్చంపేట డివిజన్లోని కులిచి ంతలపల్లి, తాటికుంటల పెంట, సర్లపల్లి, కోలంపెంట, సార్లపల్లి గ్రామాలకు చెందిన ఆదివాసులు నివసించడానికి సరిపడి భూమిని ఆమె సర్వే చేశారు. గ్రామాలకు చెందిన ఆదివాసులను ఇక్కడికి షిఫ్ట్ చేయడం జరగదు ఈ ప్రయత్నం జరుగుతుందని ఆమె తెలిపారు.అలాగే జొన్నల బొగుడ, మారేడుమాన్ దీన్నే, బాచారం రిలేషన్ ఏరియాను కూడా పరిశీలించి సర్వే చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ డిపిటి రాంబాబు, అమ్రాబాద్ డీఎఫ్ఓ రామ్మూర్తి, నాగర్ కర్నూల్ డిఎఫ్‌టి రోహిత్, ఎఫ్డిఓ అచ్చంపేటతిరుమల రావు, సాతాపూర్ ఎఫ్ఎస్ఓ వెంకటేష్, సాతాపూర్ ఎఫ్బిఓ ప్రవీణ్ బేగం తదితరులు పాల్గొన్నారు. జొన్నల బగుడా, మారేడుమాన్ దీన్నే, సారం రిలేషన్ ఏరియాను కూడా వారు సర్వే చేశారు

పేదల ఆపద్బాంధవుడు అనిల్ రెడ్డి



నవతెలంగాణ - ఊరుకొండ

కష్టాల్లో ఉన్న ఎంతోమందికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న ఆపద్బాంధవుడు జకినాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ రెడ్డి అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. బుధవారం ఊర్కొండ మండలం రేవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కాటమొని లక్ష్మయ్య(55) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జనహృదయనేత.. జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షణ సహాయం కింద 5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఊర్కొండ మండలం లోని రాచాలపల్లి గ్రామానికి చెందిన కుబ్రా(50) అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన విషయం కాంగ్రెస్ మండల నాయకులు శ్రీధర్ రెడ్డి ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి మృతురాలి కుమార్తె రషీద బేగంకి తనవంతు సాయంగా 5వేల రూపాయలను స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గెలవలయ్య, జగత్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జిల్లెల్ల వెంకటయ్య, తారకేష్, కేశవులు, వెంకటయ్య, జంగయ్య, బాలచంద్రయ్య, లక్ష్మయ్య, సురేందర్, గొల్ల మన్యం, హుస్సేన్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, నరేష్ యాదవ్, మల్లేష్, ఏడకుట్ల తిరుపతి, యాదయ్య గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను పరిశీలన

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని సాతాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు జూపల్లి యువసేన తాలూకా నాయకులు శివ రాజేశ్వర రావు, గ్రామ కార్యదర్శి కృష్ణ బుధవారం సందర్శించిన పాఠశాల స్థితిగతుల, మౌలిక వసతులను గురించి పాఠశాల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల లో మౌలిక వసతులైన టాయిలెట్స్, నల్ల కలెక్షన్, పరిసరాల పరిశుభ్రత లోటు ఉందని ఉపాధ్యాయులు వారి దృష్టికి తెచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధను పెట్టిందని, దానికి అనుకూలంగా మంత్రి జూపల్లి కృష్ణారావు సుకుమంగా ఉన్నారని, వీటిని అన్నిటిని మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే చేపడతామని జూపల్లి యువసేన తాలూకా నాయకులు శివ రాజేశ్వరరావు పాఠశాల సిబ్బందికి హామీఇచ్చారు. అనంతరంపాఠశాలలోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు సరైన పద్ధతిలో అమలు చేస్తున్నారా లేదా సరైనా సమయానికి మధ్యాహ్న భోజనం పెడుతున్నారా లేదా అనే విషయాన్ని స్కూల్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు కార్యక్రమంలో సాతాపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు శివ రాజేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నారాయణరావు ,మాజీ సర్పంచ్ కుందేల పద్మ ,పరశురాముడు, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్, కే నగేష్ , కొత్తపేట అర్జున్. సీ కృష్ణ. టీ మల్లేష్.సోట విష్ణు. రమణ. ఎస్ మల్లేష్.రాజు.ఖాసిం పుట్టపాగ కురుమయ్య. శరబంధ,.శివశంకర్,.మల్లేష్,శివరాజు,తదితరులున్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల .. సమస్యలను పరిష్కరించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్



నవ తెలంగాణ - నారాయణపేట

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో పనిచేస్తున్న 19,600మంది సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వివేకానంద మున్సిపల్ పార్క్ ఎదుట జరుగుతున్న ఉద్యోగుల సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యో గులను గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వం వెట్టిచాకిరి చేయిస్తుందన్నారు. వెంటనే ప్రభుత్వం ఎస్ఎస్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి వ్యవ సాయ కార్మిక సంఘం మద్దత్తుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, వెంకటప్ప మద్దత్తు తెలిపారు.

అన్నీ రాజకీయ పార్టీలు .. ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలి

- ఆర్డీవో రాంచందర్ నాయక్



నవ తెలంగాణ - నారాయణపేట

అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆర్డీవో రామచంద్రనాయక్ అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 ముందస్తు కార్యకలాపాలను ఆర్డీవో వివ రించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తహసీల్దార్ అమరేందర్ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి

- డాక్టర్ సంతోష



నవ తెలంగాణ - ఊట్కూర్

పిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని ఉట్కూర్ పీ హెచ్‌సీ వైద్యాధికారి సంతోష సూచించారు. బుధవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని ఊట్కూర్(బి) వైద్య ఉపకేంద్రంను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు టీకాలు వేసే విధానాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ కార్డులో పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్‌కుమార్,ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెతో .. మూతపడ్డ ఎమ్మార్సీ కార్యాలయం



నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెలో పాల్గొనడంతో ఎమ్మార్సీ కార్యాలయం మూతపడింది. ఊట్కూర్ మండలంలోని వివిధ పాఠశాలలో దాదాపు 41 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సభ్యులు పాల్గొనడంతో గత ఏడు రోజుల నుంచి మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఎంఆర్‌సీ భవనంలో పనిచేస్తున్న ముగ్గురు నిరవధిక సమ్మెలో ఉండడంతో కార్యాలయం కు గేటు తాళంతో దర్శనమిస్తోంది. అవసరం ఉన్నప్పుడు విద్యాశాఖ అధికారులు కార్యాలయానికి వచ్చి విద్యా శాఖకు సంబంధించిన సమాచారంతో పాటు పనులు చేసుకునే వెళ్లే పరిస్థితిని దాపరిచిందని సమాచారం. కార్యాలయానికి సంబంధిత విద్యాశాఖ అధికారులు ఎప్పుడు వస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. మరోపక్క ఎం ఆర్ సీ కార్యాలయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఎల్లప్పుడూ సమయపాలన పాటించి సకాలంలో ఉండి విద్యాశాఖ సంబంధించిన పనులు చేసేవారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరుతున్నారు.

మెనూ ప్రకారం భోజనం వండ్డించాలి

- ఎంపీడీవో ధనంజయగౌడ్



నవ తెలంగాణ - ఊట్కూర్

విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన వండ్డించాలని ఎంపీడీవో ధనంజయగౌడ్ సూచించారు . బుధవారం మండలంలోని కొత్తపల్లి బిజ్వార్ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం సంబంధించిన బియ్యాన్ని, వంట గదులను పరిశీలించారు. అనంతరం తయారు చేసిన మధ్యాహ్నం భోజనంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని వండ్డించాలని వంట నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని రిజిష్టర్లను పరిశీలించారు. కొత్తపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేసి చిన్నారులతో మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయుల బృందం , అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

నవతెలంగాణ - మక్తల్



మక్తల్, మగనూర్, నర్వ, కృష్ణ, ఉట్కూర్, అమరచింత, ఆత్మకూర్ మండలాల్లోని పలు గ్రామాలకు నూతనంగా బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు బుధవారం వినతి పత్రం అందజేశారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు మక్తల్, మాగనూరు ,కృష్ణ ,ఉట్కూర్, నర్వ, అమరచింత, ఆత్మకూర్ మండలాల్లో పలు గ్రామాలకు రోడ్లు సరిగ్గా లేక ఆయా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు గ్రామీణ రోడ్ల వ్యవస్థను పట్టించుకోకుండా గ్రామాలను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. ఆయా మండలాల్లోని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లను వేయించాలని ఆలోచనతో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు సీతక్కని కలిసి కొత్తగా బీటీ రోడ్ల నిర్మాణంకు దాదాపు రూ.47 కోట్లతో నిధులు కేటాయించాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు. దీంతో మంత్రికి మక్తల్ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పూర్తి చేయాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్

నవతెలంగాణ - నారాయణపేట

ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్‌లోని అన్ని వివరాలను సమగ్రంగా నమోదు చేసి సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం మద్దూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో కొనసాగుతున్న సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేను దరఖాస్తుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి చేయాలన్నారు. సర్వేలో ఏమైనా అనుమానాలు వస్తే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. రోజుకు ఎన్ని ఇండ్ల సర్వే పూర్తవుతుందని సిబ్బందిని అడిగారు. ఇంటి డాక్యుమెంట్లను పరిశీలించారు. ఒక్క దరఖాస్తును కూడా వదలకుండా సర్వే చేయాలని చెప్పారు. అయితే కొన్ని తండాలలో కొందరు వలస వెళ్లడంతో ఇళ్లు తాళాలు వేసి ఉన్నాయని సర్వే సిబ్బంది కలెక్టర్‌కు దృష్టికి తీసుకువెళ్లగా వలస వెళ్ళిన వారికి ముందస్తు సమాచారం ఇచ్చి ఒకరోజు ముందే టాం టాం వేయించి సర్వేకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వే చేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని కలెక్టర్ చెప్పారు. మద్దూరు మండల కేంద్రంలో కొందరు మహిళలు గత కొన్నేళ్ల క్రితం నుంచి తాము ఇక్కడే అద్దె ఇం డ్లలో నివాసం ఉంటున్నామని, తమకు,ఇళ్లు కట్టుకోడానికి సొంత జాగాలు కూడా లేవని కలెక్టర్‌కు విన్నవించగా స్పందించిన కలెక్టర్ స్థలాలు లేని వాళ్ల కోసం పక్కా ఇండ్లు నిర్మించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అనంతరం మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో





జరుగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీ లించారు. సర్వర్ సమస్య ఉందని, సర్వే నెమ్మదిగా సాగు తోందని అక్కడి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రోజూ సర్వర్ సమస్య ఉండదని, ఉదయం, సాయంత్రం పూటలలో సర్వే చేస్తే అన్నింటికీ వెసులు బాటు అవు తుందని సూచించారు. సర్వే యాప్ లో సమగ్ర వివరాలను నమోదు చేస్తున్నారా ? అని అడిగిన కలెక్టర్ గతంలో ఇంది రమ్మ ఇల్లు మంజూరు అయి ఉంటే తప్పనిసరిగా యాప్‌లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేష్ గౌడ్, ఎంపీడీఓ నరసింహ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన కలెక్టర్ ..

నారాయణపేట జిల్లా కేంద్రం శివారులోని పలు ప్రభుత్వ స్థలాలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం పరిశీ లించారు. నారాయణపేట కొండారెడ్డి పల్లి చెరువు మార్గంలోని 104 సర్వే నంబర్‌లో గల దాదాపు 20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేంద్రీయ విద్యాలయం నిర్మాణం కోసం పరిశీలించారు. సింగారం వద్ద నూతన కలెక్టరేట్ వెనక వైపున గల 31 సర్వే నంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం పరిశీలించారు. ఆయా స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ మొగులప్ప, ఆర్డీవో రామచంద్ర నాయక్, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వేధింపులకు గురైతే షీ టీంను సంప్రదించాలి : సీఐ

నవతెలంగాణ - నారాయణ పేట



నారాయణపేట జిల్లాలో మహిళలు, విద్యార్థినులు ఎవరైనా వేధింపులకు గురైన ర్యాగింగ్ ఈవ్ టీజింగ్ చేసిన వెంటనే జిల్లా షీ టీమ్ పోలీసులను సంప్రదించాలని సీఐ శివ శంకర్ సూచించారు. బుధవారం నారాయణపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, యువ్ టీజింగ్ పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ మొదలగు వాటి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి కళాశాలలో స్టూడెంట్స్, లెక్చరర్స్ తో కలిసి యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భగా షీ టీమ్స్ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా గ్రామీణ ప్రాంతలలో మహిళల కోసం గ్రామం లో నీ నేస్తం అనే కళాజాత ప్రోగ్రాం నిర్వహించి పోస్ట్ బాక్స్ లను ఏర్పాటు చేసి ఇబ్బందులలో ఉన్న ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే నీ నేస్తం బాక్స్ లో కంప్లైంట్ రాసి పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు గోప్యం గా ఉంచుతామని చెప్పడం జరిగింది. అమ్మాయిలు చిన్న వయస్సు లో ప్రేమ పేరుతో మోసపోవద్దు అని చెప్పడం జరిగింది. మీరు ముందుగా జీవితంలో స్థిరపడాలని కోరారు. కార్యక్రమం లో ఓఎంఐఎఫ్ స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏంజెల డెవిస్ , ఓఎంఐఎఫ్ జిల్లా కో ఆర్డినేటర్లు, హాజమ్మ, నారాయణ, మండల కో ఆర్డినేటర్ నర్సింహా,ఎల్లప్ప,ఆశమ్మా, కృష్ణ, పౌల్, ఈశ్వప్ప, ఈశ్వరమ్మ, అనురాధ, ఎల్లప్ప, రాములు, శాంతప్ప, జోగిని మహిళలు,హెల్త్‌వర్కర్‌లు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి స్విమ్మింగ్‌లో .. వాకిటి ఆంజనేయులు ప్రతిభ

నవతెలంగాణ - క్రిష్ణా

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సీఎం కప్ ఆటల పోటీలను పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దాలనే సంకల్పంతో చేపట్టిన సీఎం కప్ పోటీలలో మండలానికి చెందిన వాకిటి ఆంజనేయులు స్విమ్మింగ్ విభాగంలో జిల్లా విజేతగా నిలిచారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి స్విమ్మింగ్ 200 మిటర్ ఫ్రీ స్టైల్ విభాగంలో మండల పరిధిలోని గుడేబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వాకిటి ఆంజనేయులు మొదటి స్థానంలో విజేతగా నిలిచాడు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడా అభిమానులు అభినందించి రాష్ట్ర స్థాయిలో కూడా గెలుపొంది గ్రామ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని కోరారు.

కొవ్వొత్తుల నిరసన

నవ తెలంగాణ - ఊట్కూర్



పార్లమెంట్ సమావేశంలో జరిగిన అంశంలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రపంచ మేధావి బాబాసాహెబ్ డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్‌పై మంగళవారం చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రమైన ఊట్కూర్ లోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట బుధవారం రాత్రి అంబేద్కర్ సంఘం నాయకులు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అనే వ్యక్తి భారత దేశంలో ఉన్న ప్రతి వ్యక్తికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం హక్కుల కోసం సమానత్వం కోసం భారత రాజ్యాంగాన్ని రాసి అందిస్తే ఆ రాజ్యాంగంలోని హక్కులలో భాగంగా ఎంపీ పదవిని అనుభవిస్తూ కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అమిత్ షా భారత రాజ్యాంగంపై బాబాసాహెబ్ అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం నుంచి స్వాతంత్రం వచ్చాక వచ్చిన తర్వాత కూడా ఈ దేశంలోనే మానవజాతి కోసం పోరాటం చేసిన ఏకైక మహోన్నతుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు అంబేద్కర్‌పై హోంమంత్రి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని, అంబేద్కర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కొక్కు శంకర్, మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్ , కాంగ్రెస్ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బీ నారాయణ , అంబేద్కర్ సంఘ మాజీ అధ్యక్షులు రంగమ్మల దశరథ్ , తిమ్మప్ప , భరత్ , నర్సిములు, అశోక్, ఆర్యన్, విజయ్ , జలాల్ పాల్గొన్నారు.

లక్ష్మీవెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ బుధవారం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్‌ని చైర్మన్ ప్రహల్లాద రావు సత్కరించారు. అనంతరం చైర్మన్‌ను గొంగళ్ల రంజిత్ కుమార్ సత్కరించారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్ కుమార్ స్వామివారి ఆశీస్సులు మనందరి పైన ఉండాలని, రైతుల సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, అడవి ఆంజనేయులతో పాటు మల్దకల్ మండల అధ్యక్షుడు విష్ణు , నడిగడ్డ హక్కుల పోరాట సమితి మల్దకల్ మండల నాయకులు గోపాల్, ఉప్పరి కృష్ణ, హనుమేశ్, బంగి పరుష, ఆంజనేయులు, ముద్దాల నరసింహులు, చిన్న రాముడు సర్వేష్, నజుముల్లా, మీసాల కిష్టన్న, లక్ష్మన్న ,గొర్ల తిమ్మప్ప, ఆశన్న, భూపతి, రమేష్ , సర్వేశ్, నరసింహులు, నాగర్ దొడ్డి కృష్ణ, కె.పి రామకృష్ణ, తిరుపతన్న, లక్ష్మన్న, హనుమేష్, బీచుపల్లి, బలిజ రాజు, కృష్ణ, హనుమంతు, మల్లకల్ మండల కమిటీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో మదనాపురం వాలీబాల్ జట్టు



నవతెలంగాణ - మదనాపురం

సీఎం కప్ వాలీబాల్ ఆటల పోటీలో మదనాపురం మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి విజేతగా నిలిచారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఆటల పోటీలో వాలీ బాల్ మదనాపురం క్రీడాకారులు అత్యుత్తమ ప్రతి భను కనపరిచి మండలానికి మంచి పేరు తీసుకు రావడం పట్ల నాయకులు, అధికారులు అభినందించారు.

వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నడపాలి : ఎస్ఐ

నవతెలంగాణ - మదనాపురం

వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా నడపాలని చెరుకు ట్రాక్టర్ డ్రైవర్లకు ఎస్సై శేఖర్ రెడ్డి సూచించారు. బుధవారం మదనాపురం మండల కేంద్రంలో ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. విధిగా సమయ పాలన పాటించాలన్నారు. ఎదురుగా వస్తున్న వాహన దారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన ట్రాక్టర్లను ఎడా పెడాగా నడిపిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్ల పక్కల ఉన్న పెద్ద పెద్ద చెట్ల కొమ్మల తాకిడి వల్ల వాహనాన్ని కుడివైపుకు తీసుకునేటప్పుడు వెనక వస్తున్న వాహనాలను గమనించి నడపాలని, అతి వేగంతో ఉండి డస్ట్ రోడ్ల దగ్గర గుంతలు చేస్తూ ఇతరులకు ప్రమాదాలను కలిగించవద్దని అన్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయాన విచ్చలవిడిగా చెరుకు ట్రాక్టర్లు తిరగడంతో ఎంతో మంది అయోమయానికి గురై డ్రైవింగ్‌లో ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం ఉందని అన్నారు. అందుకు రాత్రి పూట ఒక సమయ స్ఫూర్తిని ఎంచుకొని చెరుకుని తీసు కెళ్లాలని ఈ సందర్భంగా ఎస్ఐ సూచించారు. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



పెండింగ్ వేతనాలను .. విడుదల చేయాలి : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే స్కావెంజర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఒక్కో పాఠశాలకు ఒక్కో విధంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ నిధుల తోనే ఒక్కో పాఠశాలలో ఇద్దరు, ముగ్గురు కార్మికులను అతి తక్కువ వేతనాలకు నియమించుకున్నారని అన్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన, ఇప్పటి వరకు కార్మికుల ఖాతాలో జమచేయలేదని అన్నారు స్కావెం జర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించిన తక్కువే అవు తుందని, ఇచ్చే అతి తక్కువ వేతనాన్ని కూడా నెలల తరబడి పెండింగ్ లో పెడితే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. స్కావెంజ ర్లకు రక్షణగా ఎలాంటి పరికరాలను అందజేయలేదని, దీంతో కార్మికులు తరచుగా అనారోగ్యాల పాలు అవుతున్నారని అన్నారు. కార్మికులు చేస్తున్న కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కార్మికులు పాఠశాలల్లో పని చేసినప్పటికీ స్థానిక సంస్థలు వేతనాలు చెల్లించలేదని, గత ఏడాది వేతనాలు వెంటనే విడు దల చేయాలని కోరారు. స్కావెంజర్లకు ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించాలని, నెల నెల సక్రమంగా వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో సీఐటీయూ ఆధ్వ ర్యంలో ఆందోళనలకు సిద్ధం మవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రఘు, పార్వతి, చంద్రశేఖర్, మాధవి, రామాంజనేయులు, ఆసియా బేగం, మజు రంబి, గోవిందు, షఫీ తదితరులు పాల్గొన్నారు.

పీజేపీ క్యాంపులోనే..

జిల్లా కోర్టు సముదాయన్ని ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ నాయకులు



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పీజేపీ క్యాంపులోనే జిల్లా కోర్టు సముదాయన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు బీఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, కురువ విజయ్ కుమార్, అతికూరు రహమాన్, హనుమంతు, మాధవ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కోర్టుకు పూడురు శివారు స్థలాన్ని కేటాయిస్తు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గద్వాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే స్థల సేకరణ, నిధుల కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ రోజు మెజారిటీ న్యాయవాదులు ఆ స్థలం వద్దని తీర్మానం చేసి విధులు బహిష్కరణ చేపట్టిన నేపథ్యంలో పార్టీలో ఈ విషయమై చర్చించడం జరిగిందన్నారు. తాము కూడా ప్రజలు, కక్షిదారుల కోణంలో ఆలోచించి న్యాయవాదులు చేస్తున్న ఆందోళన న్యాయ బద్ధమైందని అన్నారు. జిల్లా ప్రజలకు ఆమోదమైనా స్థలంలోనే కోర్టును నిర్మించాలని అన్నారు. న్యాయవాదుల డిమాండ్ న్యాయ బద్ధమైనది తక్షణమే జిల్లా కలెక్టర్, ఇక్కడి ప్రజాప్రతినిధులు అనంతపురం గుట్టలో కాకుండా జీజేపీ క్యాంపులో జిల్లా కోర్టు సముదాయాన్ని కొనసాగించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

కేజీబీవీని తనిఖీ చేసిన తహసీల్దార్, ఎంఈఓ



నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండలకేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను మధ్యాహ్న భోజన సమయంలో తహసీల్దార్ సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు మంచిగా చదవాలని సూచించారు. ఈ సందర్భంగా వంటగదిని , సరుకులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీంద్రబాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నియంత్రించాలని ర్యాలీ



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల కేటీదొడ్డి మండలంలో కొండాపురం గ్రామంలో బాలల హక్కుల పరిరక్షణ ఆధ్వర్యంలో ఎం.వీ ఫౌండేషన్‌లో బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ వీధి వీధినా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గాజుల కృష్ణ మాట్లాడుతూ అమ్మాయి 18 సంవత్సరాలు, అబ్బా యిలకు 21 సంవత్సరాలు నిండిన తరువాత పెళ్లి చేయాలని, అబ్బాయిలకు ఇచ్చినంత స్వేచ్ఛ అమ్మాయిలకు కూడా ఇవ్వాలని, అలాగే లక్ష్యం నెరవేర్చు కున్నంత వరకు చదివించాలని అన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల పుట్టబోయే పిల్లలకు 52 రకాల జబ్బులతో జన్మిస్తారని పేర్కొన్నారు. బాల్య విహాలు చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ సభ్యులు తిమరెడ్డి , రమేష్ , వీరేష్ ,అంజనేయులు, కార్తీక్ , యుగంధర్, పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ఎంఈఓ అశోక్ కుమార్



అలంపూర్ : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిం చాలని ఎంఈఓ అశోక్ కుమార్ విద్యార్థినీలకు సూచి ంచారు. బుధవారం అలంపూర్ మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్ బాలికల పాఠశాలను సంద ర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతి చదివే విద్యా ర్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, చేతిరాతను మెరుగుపరుచు కోవాలని, పరీక్షల్లో ఇచ్చే ప్రశ్నపత్రాలను క్షుణ్ణంగా చదివి పరీక్షలు రాయాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్షల్లో 100 శాతం విద్యా ర్థులు ఉత్తీర్ణులు కావాలని, ఎక్కువమంది విద్యార్థులు 10/10 ఫలితాలు సాధించాలని కోరారు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షునిగా మేడిశెట్టి బాలస్వామి



నవతెలంగాణ - మల్దకల్

గద్వాల వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్య వైశ్య మహాసభ నుంచి ఎన్నికల పరిశీలకుడు భీమా ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతన అధ్యక్షునిగా మరోకసారి మేడి శెట్టి బాలస్వామిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా మిడిదొడ్డి శ్యాంసుందర్ రాష్ట్ర మహాసభ విద్యా కమిటీ చైర్మన్ గద్వాల పట్టణ అధ్యక్షులు బిలకంటి రా ము, మాజీ జిల్లా అధ్యక్షులు జయరామయ్య , వనపర్తి జిల్లా అధ్యక్షులు ,అలంపూర్ జోగులాంబ జిల్లా అధ్యక్షులు రమేష్ గుప్తా , మల్దకల్ పట్టణ అధ్యక్షులు బాదం శ్రీనివాసులు , ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఇల్లూరు నాగరాజు , సంఘస్థాపకులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మనసాని నాగరాజు , రమేష్ చంద్ర , ఓరుగంటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయాలను పక్కాగా నిర్వహించి, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల, ఐజ, అలంపూర్, వడ్డేపల్లి మున్సిపాలిటీలకు మంజూ రైన నిధులు, వాటి ద్వారా చేపట్టిన అభివృద్ధి పను లపై సమీక్షించారు. 15వ ఫైనాన్స్, సీఎం అషఉ్యరెన్స్ ఫండ్, పన్నులు, గృహ నిర్మాణ అనుమతులు, ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన ఆదాయాల వివరాలను అడిగి తెలుసు కున్నారు. వచ్చిన ఆదాయాన్ని సరైన అకౌంటింగ్ ప్రక్రియ లతో నిర్వహించి, చార్టెడ్ అకౌంటెంట్ల ద్వారా ఎప్పటికప్పుడు ఆడిట్ చేయించాలన్నారు. నిధులను ఇతర పనులకు మళ్లిం చకుండా పద్ధతి ప్రకారం ఖర్చు చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగవంతం వివిధ స్కీంల నుంచి వచ్చిన నిధుల ద్వారా చేపట్టిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా స్వచ్ఛ భారత్ నిధుల కింద చేప ట్టిన మరుగుదొడ్లు,పబ్లిక్ టాయిలెట్స్, కమ్యూనిటీ టా యిలెట్స్ నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. చేపట్టిన పనులను త్వరలోనే క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తానని, పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వచ్చే వారం వరకు నిధుల వివరాలను సమగ్రంగా అందజేయాలని సూచించారు.





ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్లు, డిఇలు, ఏఈలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనుల పరిశీలన ..

గద్వాల్ మున్సిపాలిటీలో బుధవారం వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నది అగ్రహారంలో ఉన్న గద్వాల్ పట్టణంలో నీటి సరఫరా స్కీమ్ క్రింద చేపట్టిన ఫిల్టర్ ప్లాంట్‌ను సందర్శించి, అందులోని అన్ని విభాగాలను పరిశీలించారు. అమృత్ 2.0 పథకం కింద ప్రతిపాదిత కొత్త వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్,5 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నిర్మించబడే ప్లాంట్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అంబారీ టౌన్‌షిప్ పనులను పరిశీలించి పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం హామీ నిధుల కింద జరుగుతున్న అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. నల్లకుంటలో నిర్మాణంలో ఉన్న మల్టీపర్పస్ ఆడిటోరియం పనులను సందర్శించి, ఆడిటోరియం నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. తేరుమైదనం, కృష్ణవేణి చౌక్ సమీపంలోని అండర్ గ్రౌండ్ వర్షపు నీటి కాలువలను పరిశీలించారు. పనులన్నీ వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని మున్సిపల్ ఇంజినీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డీ.ఈ మల్లేష్, మున్సిపల్ ఏ.ఈ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తే రాష్ట్రం అగ్నిగుండమే

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మాజీ మంత్రి కేటీఆర్‌పై అక్రమ కేసులు బనాయిస్తే తెలంగాణ రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ ఆఫీస్ తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్‌ను ప్రపంచపటంలో నిలబెట్టడం కోసం అంతర్జాతీయంగా జరిగిన బిడ్డింగ్‌లో ఫార్ములా ఈ ఈవెంట్‌ను కష్టపడి కేటీర్ హైద్రాబాద్ కు తెచ్చారన్నారు. ఫెడరేషన్ ఇంటర్నేషనల్ ఆటో ప్రమోటర్, తెలంగాణ ప్రభుత్వానికి ఈ సంస్థకు మధ్య నాలుగేళ్ల ఒప్పందం జరిగిందని, మొదటి రేసు నిర్వహణలో ప్రమోటర్ గ్రీన్ కో కు లాస్ వచ్చిందని తప్పుకుందన్నారు. హైద్రాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసం ఈ వీ పెట్టుబడుల కోసం మిగతా క్రీడోత్సవాలు, ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్స్ లగే ప్రభుత్వమే ఫండింగ్ చేద్దామని ఆనాడు రాష్ట్ర ప్రభుత్వమే స్పాన్సర్ ప్రమోటర్‌గా ఉండేందుకు నిర్ణయం అని, నాడు మున్సిపల్ మంత్రిగా కేటీర్ తన శాఖ అధికారులతో కలిసి ఒక ప్రభుత్వంగా నిర్ణయం తీసుకున్నారన్నారు. అంతేగాని ఎలాంటి దురుద్దేశం లేకుండా హైద్రాబాద్ ను దేశంలోనే నెంబర్ వన్ నగరం గా తీర్చిదిద్దిన వ్యక్తి కేటీర్ అన్నారు. 6 గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అడ్డదారిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడి ఒక సంవత్సరం పూర్తయిందని, ఈ సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కేటీఆర్ అనునిత్యం ఎండగడుతున్నాడని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేసిన రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారని అన్నారు. హైడ్రా పేరిట హైద్రాబాద్ ను అల్లకల్లోలం చెసి ఎంతోమంది పేదల ఇళ్లను కూల్చి వారిని రోడ్డున పడేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారని అన్నారు. మూసీ నది ప్రక్షాళన పేరిట లాక్షా యాభైవేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడితే కేటీఆర్ అడ్డుకున్నారన్నారు. లగచర్లలో అమాయక గిరిజన రైతుల భూములను అడ్డదారిలో లాక్కోవడానికి ప్రయత్నిస్తే అక్కడి రైతులు అధికారులను ప్రశ్నిస్తే వారిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించిన ముఖ్యమంత్రి , ఆయన సోదరులు చేసిన కుట్రలను ఛేదించి లగచర్ల సమస్యను దేశం ముందు నిలబెట్టి రేవంత్ రెడ్డిని దోషిగా కేటీఆర్ నిలబెట్టాడని అన్నారు. గ్రూప్ వన్ అభ్యర్థులకు అండగా ఉన్నారని అన్నారు. ముఖ్యమంత్రి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని సొంత బామ్మర్ది సూదిని సృజన్ రెడ్డి కంపెనీకి అర్హత లేకున్నా రూ.1137 కోట్ల అమృత్ టెండర్లలో జరిగిన కుంభకోణాన్ని బయట పెట్టాడని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు సరిగ్గా లేక ఎలుకలు కరిచి చనిపోతా ఉంటే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో కమిటీ వేసి గురుకులాల్లో విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టి ప్రభుత్వ మెడలు వంచి ప్రభుత్వం మొత్తాన్ని గురుకులాల బాట పట్టించిన వ్యక్తి కేటీఆర్ అన్నారు. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ టెండర్లలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాఘవ కంపెనీకి, మెగా కృష్ణా రెడ్డి కంపెనీకి అక్రమంగా కట్టబెట్టిన టెండర్ల కేటాయింపును ఎండగట్టిన నాయకుడు కేటీఆర్ అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంట్లో జరిగిన ఈడీ దాడులను బయటకు రాకుండా హైద్రాబాద్ కోహినూర్ హోటల్ లో పొంగులేటి అదానీల రహస్య చీకటి భేటీని బయట పెట్టిన నాయకుడు కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో అదానీ సిమెంట్ కంపెనీకి అడ్డగోలుగా భూములు అప్పగించి, రాయదుర్గంలో వందలకోట్ల విలువైన ప్రభుత్వ భూములను అప్పగించిన రేవంత్ రెడ్డి అదానీ బంధాన్ని దేశం ముందు పెట్టి తెలంగాణ ప్రభు త్వానికి అదానీ ఇచ్చిన రూ.100 కోట్ల విరాళాన్ని వెనక్కు ప్రభుత్వమే పంపేవిదంగా పోరాడిన నాయకుడు కేటీఆర్ అన్నారు. ఇలా కాంగ్రెస్ ప్రభు త్వం ముఖ్యమంత్రి గడిచిన సంవత్సర కాలంగా చేస్తున్న అవినీతి అక్రమాలను, కుంభకోణాలను స్కాములను బయటపెట్టి ప్రజల ముందు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని ఎప్పటికప్పుడు ఎండ గడుతూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాడిన కేటీ ఆర్ మీద కాంగ్రెస్ పార్టీ బీజేపీ పార్టీ కూడా బలు క్కొని అక్రమంగా ఫార్ములా ఈ రేసులో ఎదో అవినీతి జరిగిందని కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ ఏసీబీ కేసులు పెడతామని కేటీఆర్ గొంతును నొక్కాలని వ్యవహరిస్తే కాంగ్రెస్ ప్రభు త్వంపై తిరుగుబాటు తప్పదన్నారు. ముఖ్యమంత్రి ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికి కేటీఆర్‌ని కూడా ఏసీబీలో ఎదో ఒకర కంగా అక్రమంగా కేసులు పెట్టాలని చూస్తే తెలం గాణ రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని తీవ్ర స్థాయి లో ధ్వజమెత్తారు. ఈ కార్యాక్రమంలో మల్దకల్ నా యుడు, మంద మల్లికార్జున్, ఆటో మఖ్బుల్, బీచు పల్లి, నర్సింలు, రాము, బాలస్వామి, దామోదర్ పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్‌కుమార్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ మీ పక్షాన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నిలదీస్తుందని అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15శాతం విద్యకు బడ్జెట్ పెడతామని 7శాతం బడ్జెట్ కూడా పెట్టలేదన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షకు విజయ్ కుమార్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డా.కురువ విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తానని అన్నాడని పేర్కొన్నారు. కేసీఆర్‌ను అధికారం నుంచి దింపడానికి ఒక గంట ఎక్స్ట్రా పని చేయాలని మిమ్మల్ని అడిగాడు రేవంత్ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన నెలలో సెక్రటేరియట్లో కూర్చొని చాయ్‌తాగుతూ సమస్య పరిష్కరించుకుంటామన్నావు కదా.. ఇంకా నెల కాలేదా అని రేవంత్ రెడ్డిని ఆయన ఇంట్లో పనిచేసే వాళ్ళు ఆ సంగతి గుర్తు చేయాలన్నారు. బాండ్ పేపర్ల మీద రాసి హామీల అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి అన్నారు. నువ్వు చెప్పిన మాటలే ఎందుకు మర్చిపోయావు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15శాతం విద్యకు బడ్జెట్ పెడతామని 7.4శాతం బడ్జెట్ పెట్టారు... 2500 స్కూళ్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో మూతపడ్డాయని అన్నారు. 25వేల మెగా డీఎస్సీ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. విద్యా వాలంటీర్లను పూర్తిగా తొలగించారని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను పట్టించుకోవడం లేదన్నారు. ఒక గంట కాదు నాలుగు గంటలు ఎక్స్ట్రా పని చేద్దాం ఈ ముఖ్యమంత్రి మెడలు వంచుదా మన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సత్తా చూపుదామని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మీ పక్షాన కాంగ్రెస్‌ని నిలదీస్తామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు.



టీఎన్జీవోస్ హాల్ ప్రారంభోత్సవానికి తరలిరండి

- టీఎన్జీవోస్ జోగులాంబ జిల్లా అధ్యక్షులు నాగర్జున గౌడ్

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

టీఎన్జీవో సమాచార ప్రతినిధి డిసెంబర్ 18 గురువారం తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం భవనం వద్ద ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జోగులాంబ జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు నాగార్జున గౌడ్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ మొదటి అంతస్తు హాలును డిసెంబర్ 20 శుక్రవారం 11 గంటలకు టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ప్రారంభిస్తున్నారని ముఖ్య అతిథులుగా కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంఎస్ హుస్సేన్ (ముజీబ్) ప్రత్యేక ఆహ్వానితులు కేంద్ర సంఘ సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్ కేంద్ర కార్యదర్శి భీమన్న , రాష్ట్ర కార్యవర్గం తెలంగాణలోని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, సోదర సంఘ నాయకులు పాల్గొంటున్నారని అన్నారు. ఈ హాలు సంఘ సభ్యుల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని సమస్యలు చర్చించుకుని సాధన దిశలో పరిష్కరించే మార్గం ఏర్పడుతుందని , అందుకు టీఎన్జీవోస్ జోగులాంబ జిల్లా శాఖ కృషి చేస్తుందని తెలిపారు . హాల్ ప్రారంభ కార్యక్రమానికి టీఎన్జీఎస్ ఉద్యోగులు, అనుబంధ సంఘ ఉద్యోగులు , నాయకులు పెద్ద తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో టీఎన్జీఎస్ కేంద్ర కార్యదర్శి భీమన్న టీఎన్జీవోస్ జోగులాంబ జిల్లా కార్యదర్శి బీజాపూర్ ఆనంద్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జోగులాంబ అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకట రాజారెడ్డి టీఎన్జీవోస్ జోగులాంబ జిల్లా సహాయ అధ్యక్షులు కే నాగేష్ కోశాధికారి విష్ణు సంస్కృతిక కార్యదర్శి కే మురళీధర్ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బద్రినిస బేగం కార్యవర్గ సభ్యులు టీఎన్జీఎస్ గద్వాల యూనిట్ కార్యదర్శి అర్పిత టీఎన్జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ



నవతెలంగాణ - గట్టు

ఎల్ టీ ఐ మైండ్ ట్రీ సంస్థ సహకారంతో బుధవారం భవిష్య భారత్ సంస్థ ఆద్వర్యంలో ఎల్లందొడ్డి గ్రామంలో కమ్యూనిటీ సర్వీస్ కం రీసోర్స్ సెంటర్ ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా ఎల్ టీ ఐ మైండ్ ట్రీ సంస్థ పనీష్ , లలిత , భవిష్య భారత్ ట్రస్ట్ వ్యస్థాపకులు ట్రస్టీ లెఫ్టినెట్ జెనరల్ (రిటైర్డ్) హరి ప్రసాద్ , సంస్థ డైరెక్టర్ హేమంత్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు ఇల్లంతటి గ్రామంల 8 మంది పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. అదేవిధంగా మాయంతో సహకారంతో గ్రామానికి అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీ.డబ్ల్యూ.ఓ సుధారాణి ,జిల్లా ఉద్యోగ ఉపాది కల్పన అదికారిణి డా.ప్రియాంక , జిల్లా పషువధ్య అధికారి ..పీ.డి.వో నీతి ఆయోగ్ కో ఆర్డినేటర్ అఫ్జల్ , పంచాయతీ సెక్రెటరి స్రీనివాస ,మాజీ సర్పంచ్, భవిష్యభారత్ సంస్థ సిబ్బంది కమ్యూనిటీ ఆర్గనైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

నిశ్చితార్థ , గృహప్రవేశ వేడుకల్లో ..

గొంగళ్ల రంజిత్ కుమార్



నవతెలంగాణ - మల్లకల్

మండలంలోని బిజ్జారం గ్రామంలో తెలుగు మూర్తి కుమార్తె, మల్దకల్ కూరగాయల జయమ్మ కుమారుడు నరేష్‌ల నిశ్చితార్థ వేడుకల్లో.. మేకలసోంపల్లె గ్రామం అశోక్ నూతన గృహప్రవేశంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు శ్రీనివాస్ యాదవ్,బలరాం నాయుడు, మీసాల కృష్ణన్న,వెంకట్ రాములు, గోపాల్ సర్వేశ్, రమేష్, గోపాల్, కార్తీక్, అంజి తదితరులు పాల్గొన్నారు.